# <u>ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ వారి కార్యాలయము, విజయవాడ.</u>

**<u>పత్రికా ప్రకటన.</u>** **తేదీ.<u>22.10.2025.</u>**

**దొంగతనం కేసులో నింధితునికి "6 నెలల 05 రోజుల సాధారణ జైలు శిక్ష" విధించిన న్యాయస్థానం.**

ఎన్.టి.ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ పరిధి లోని మాచవరం పోలీస్ స్టేషన్లో నమోదైన క్రైం.నెంబర్ 116/2025 సెక్షన్ 303 ( 2) BNS కేసులో నిందితుడైన మచిలీపట్నం, నవీన్ మెట్ల కాలనికి చెందిన ఆరేపల్లి దుర్గారావు (48 సం) పై నేరం ఋజువైనందున **ది.22.10.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి 6 నెలల 05 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేస్ కు సంబంధించి గుంటూరు జిల్లాకు చెందిన ఫిర్యాది మాచవరం పోలీసు స్టేషన్ పరిదిలో మోడ్రన్ ఇండస్ట్రీస్ నందు గత 12 సం.లుగా సుపర్వైజర్ గా పనిచేస్తున్నట్లు, ప్రతి రోజూ లాగానే **ది.21.03.2025** తేదీన మధ్యాహ్నం 03.00 గంటల సమయంలో గాయత్రి నగర్ మోడ్రన్ ఆఫీసు బయట పార్క్ చేసి లోనికి వెళ్ళి వచ్చేసరికి ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు బైకును దొంగతనం చేసినట్లు ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి మాచవరం సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ ఎ.వి.శ్రీనివాసరావు గారు క్రైం.నెంబర్ 116/2025 సెక్షన్ 303 ( 2) BNS గా కేసుగా నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినారు.

సదరు దొంగతనం కేసులో దర్యాప్తు అనంతరం **ది.17.04.2025** వ తెదిన ముద్ధాయిని అదుపులోనికి తీసుకుని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపెట్టడం జరిగింది.

విచారణ అనంతరం పైన తెలిపిన కేసులో నిందితుడైన మచిలీపట్నం, నవీన్ మెట్ల కాలనికి చెందిన ఆరేపల్లి దుర్గారావు (48 సం) పై నేరం ఋజువైనందున **ది.22.10.2025** వ తేదీన గౌరవనీయులైన 1వ అడిషనల్ చీఫ్ జ్యూడిష్యల్ మెజిస్ట్రేట్ శ్రీ ఎం.ఎస్.కరీముల్లా గారు నిందితునికి 6 నెలల 05 రోజుల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసులో ప్రాసిక్యూషన్ తరుపున అస్సిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీమతి వై.సత్యవాణి గారు, సి.యమ్.ఎస్. ఇన్స్పెక్టర్ శ్రీ జగదీశ్వర రావు గారు, మాచవరం ఇన్స్పెక్టర్ శ్రీ సి.హెచ్.ప్రకాష్ గారు, మరియు సి.యమ్.ఎస్. సిబ్బంది పర్యవేక్షణలో 06 మంది సాక్షులను విచారించడం జరిగింది.

*** * ***